


ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలి

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
బుధవారం | 07 అక్టోబరు , 2026 | పేజీలు : 06



## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్

# స్కూల్స్‌తో విద్య బలోపేతం

### కలెక్టర్ చంద్రశేఖర్

**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగానే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నట్లు కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికై మంగళవారం ఆయన మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామంలోని సర్వే నంబర్ 214లో సుమారు 20 నుంచి 25 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలల్లో 2,500 మంది విద్యార్థులకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్య అందించేలా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాల నిర్మాణానికి అనువుగా ఉన్న స్థల వివరాలు, అందుకు సంబంధించిన లే అవుట్లు, భూ రికార్డుల వివరాలన్నింటినీ సమర్పించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. స్థలానికి సంబంధించిన రికార్డులను పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కాగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో 2500 మంది విద్యార్థులకు సరిపోయే విధంగా తరగతి గదులు, డార్మెటరీలు, కిచెన్, డైనింగ్, ల్యాబ్లు, లైబ్రరీ, ఆట స్థలాలు, ఇలా అన్ని సౌకర్యాలను కల్పించి కార్పొరేట్ తరహాలో వీటిని తీర్చిదిద్దనున్నట్లు ఆయన తెలిపారు. వీరి వెంట మైనింగ్ ఏడి రవికుమార్, ఆర్ఐలు ఠాకూర్ రామకృష్ణ , కృష్ణయ్య, డిప్యూటీ సర్వేయర్ శ్రీనివాస్‌రెడ్డి, సర్వేయర్లు శ్రీనివాస్, సైదులు, నరసింహ, ఉన్నారు.




# మా ప్రభుత్వానికే ప్రజల అండ

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** తమతో కలిసి రావాలని ప్రజలను బిఆర్ఎస్ నేతలు కోరుతున్నారని కాని పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న తమ ప్రభుత్వానికి అండగా ఉండేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణ పనులను మంత్రి ఉత్తమ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే అధిక నిధులు, వనరులతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆశించామని అన్నారు. ఐతే గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందన్నారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పగించినప్పటికీ పేద ప్రజలకు సన్నబియ్యం అందించలేకపోయిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కోటి ఆరు లక్షలకు పైగా పేద ప్రజలకు సన్న బియ్యం అందిస్తోందని తెలిపారు. డ్వాక్రమహిళలకు వడ్డిలేని రుణాలు, ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించే కార్యక్రమంలో భాగంగా మునగాల మండలంలో అత్యాధునిక సదుపాయలతో వంటశాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమం, విద్య, అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, గతంలో దొరల పాలనల దోచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమిలేదని విమర్శించారు.

**రూ.200 కోట్ల భారీ వ్యయంతో ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఇంటర్నేషనల్ పాఠశాలను నిర్మిస్తున్నాం: రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

తాము కూర్చున్న ప్రదేశంలో చరిత్ర సృష్టించేలా అత్యున్నత ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలను నిర్మిస్తున్నామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ప్రపంచంలో ఎక్కడలేని విధంగా ఆధునిక సదుపాయాలతో పాఠశాలను తీర్చిదిద్దుతున్నామని, పూర్తిగా ఆంగ్ల మాద్యమంలో విద్యాబోధన ఉంటుందని అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజల సహకారాన్ని మంత్రి గుర్తు చేసుకున్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ స్థానానికి హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి లక్షకు పైగా ఓట్ల మెజార్టీ అందించారని తెలిపారు. గత

తరువాయి 2లో

## మార్నింగ్ వాక్‌లో ప్రజలతో మమేకం







పోషకాహారం సక్రమంగా అందేలా చూడాలి

## మా ప్రభుత్వానికే ప్రజల అండ

(మొదటి పేజీ తరువాయి)

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** వడ్డే ఓబన్న 180వ వర్ధంతి వేడుకలు మంగళవారం నల్లగొండ పట్టణంలోని 8వ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వజ్జా సంతోషిణి రమేష్ యాదవ్, వడ్డెర కుల పెద్ద వేముల లక్ష్మయ్య, కన్నెబోయిన అంజిబాబు వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వల్లపు కోటయ్య, తమ్మిశెట్టి వెంకన్న, గుంజ శ్రీను, కొమ్మిర శ్రీను, వల్లపు లింగయ్య, వేముల రవి, వేముల కృష్ణ,లిఫ్ట్ సొసైటీ అధ్యక్షులు గుంజ లక్ష్మణ్, తమ్మిశెట్టి హరికృష, తమ్మిశెట్టి మల్లేష్, రవివర్మ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ:** స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న 180వ వర్ధంతి వేడుకలను కోదాడ పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కోదాడ పట్టణ వడ్డెర సంఘం నాయకులు బస్టాండ్ వద్ద గల వడ్డెర ఓబన్న విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు బత్తుల ఉపేందర్, చింతల నాగేశ్వరరావు, చింతల లింగయ్య, ఉప్పతల శ్రీనివాసరావు, ఓర్సు దుర్గారావు, ఉప్పతల కోటేశ్వరరావు, వేముల వీరాజు, ఉప్పతల నారాయణ, చల్ల సూర్యం పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులుగా చిలుకల

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులుగా చిలుకలు సంతోష్ యాదవ్‌ను నియమిస్తూ ఆ కమిటీ జిల్లా అధ్యక్షులు డా.సుర్కంటి శ్రీధర్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేసినట్లు బుధవారం ఆయన తెలిపారు. భువనగిరి పట్టణంలో జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిన్నం బాలరాజు పాల్గొన్న కార్యక్రమంలో నూతన జిల్లా కమిటీలోకి తనను తీసుకున్నట్లు చెప్పారు.



# పోషకాహారం సక్రమంగా అందేలా చూడాలి

**ప్రజాపక్షం/యాదాద్రి :** అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం సక్రమంగా అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. మంగళవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని న్యూ రాంనగర్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ అంగన్వాడీ కేంద్రంలో నమోదైన చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, బాలింతల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లో నమోదైన వారిలో ఎంతమంది ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రానికి హాజరవుతున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న గుడ్లు, పాలు, పప్పు ధాన్యాలు తదితర పోషకాహారాన్ని ప్రతి నెలా సక్రమంగా అందిస్తున్నారా లేదా అని పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పోషకాహారం సకాలంలో అందేలా చూడాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారుల్లో తీవ్ర పోషకాహార లోపం , మోస్తరు పోషకాహార లోపం ఉన్న పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అటువంటి పిల్లలకు బాలామృతం అందిస్తున్నారా లేదా అని పరిశీలించారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, వారి ఆరోగ్యం, ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. చిన్నారులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం గుడ్డు, పప్పుతో కూడిన పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మంగళవారం పిల్లలకు ఇస్తున్న గుడ్ల నాణ్యతను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు, సంక్షేమ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్‌లో ప్రజలతో మమేకం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలతో నేరుగా మాట్లాడి గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో వివరాలను అడిగి తెలుసుకున్నారు. మార్నింగ్ సందర్భంగా గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయా లేదా అనే అంశంపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతి, మౌలిక వసతుల పరిస్థితి, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు తదితర అంశాలను పరిశీలించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణము లబ్ధిదారుల పరిస్థితి ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో వివరాలు తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్,భాస్కర్ రెడ్డి, ఎమ్మార్వో రవికుమార్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏవో శ్రీ ఉమా, ఎంఈఓ మంజుషా రాణి, విద్యుత్ శాఖ ఏఈ బిక్షపతి, హౌసింగ్ ఏఈ నరేష్, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు తుమ్మల మమత తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ జిట్ట బాలకృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు దేవరుప్పల ఐలయ్య, ఎరుకల వెంకటేష్ గౌడ్, దేవరుప్పుల మల్లేష్, గొప్ప లింగారెడ్డి ,నల్లరాజు, నాగాయపల్లి శివరాములు,గుంటి రాజు, దానబోయిన నవీన్ ,వార్డు సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడంతో పాటు కాలనీల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని నల్లగొండ నగర మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ సిబ్బందికి సూచించారు. మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్‌లో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ మహ్మద్, మున్సిపల్ కమిషనర్ బి.వంశీకృష్ణతో కలిసి ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ కాలనీ ప్రజలతో నేరుగా మాట్లాడి స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో పౌర సౌకర్యాలు, పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీ తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తేగా, వాటిని సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలకు ప్రాధాన్యత క్రమంలో పరిష్కార మార్గాలు చూపాలని సూచించారు. కార్పొరేటర్ స్వాతి గోపగోని రాజశేఖర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.అశోక్ కుమా ర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జె.కృష్ణవేణి, ఏఈలు వగ్గు దిలీప్ భార్గవ, టి.ప్రవీణ్ కుమార్, ఎండి ఆసిమ్ బాబా, తదితర మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ శాఖ అధ్యక్షుడిగా పాలకూర్ల రాజు గౌడ్

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** జలాల్ పురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా పాలకూర్ల రాజు గౌడ్ ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ ఆధ్వర్యంలో నూతన యూత్ కమిటీని ఏర్పాటు చేసినట్లు బుధవారం తెలిపారు. ఉపాధ్యక్షులు షాపాక బాల నరసింహ, కార్యదర్శిగా గంజి రాజేశ్వర్, కోశాధికారి గుండ్ల అరుణ్, ప్రచార కార్యదర్శి రేవెల్లి శ్రీకాంత్ ఎన్నికయ్యారు. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోరంటి శ్రీనివాస్ రెడ్డి, పాలకూర్ల ఆగయ్య గౌడ్, దేవాలయ చైర్మన్ కేసారం సురేందర్ రెడ్డి, గుండ్ల శ్రీరాములు, శాపాక బిక్షపతి, శాపాక శంకర్, బీసీ సెల్ అధ్యక్షులు పాలకూర్ల ఉపేందర్ గౌడ్, రైతు సంఘం అధ్యక్షులు కేసారం శ్రీకాంత్ రెడ్డి, వార్డ్ సభ్యులు బైరు శివాజీ గౌడ్, శాపాక బాలమణి శ్యామ్, కేసారం నరేందర్ రెడ్డి, గడ్డం నవీన్, కంది మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## నూతన విగ్రహ ప్రతిష్టాపనకు ఆహ్వానం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ప్రపంచ ప్రఖ్యాతి చెందిన పోచంపల్లి పెద్ద చెరువు కట్టపై నిర్మితమవుతున్న శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ తల్లి దేవాలయం పునః నిర్మాణ నూతన విగ్రహ ప్రతిష్టాపన కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు హాజరు కావలసిందిగా బుధవారం ఆహ్వాన పత్రికను ఆలయ పునర్నిర్మాణ కమిటీ అందజేశారు. వచ్చే నెల 12 నుండి 16 వరకు జరగనున్న ఉత్సవాల వేడుకలలో రాష్ట్రవ్యాప్తంగా అశేష భక్త భక్తజనం హాజరుకావాలని కోరారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర జిల్లా ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటారని కమిటీ తెలిపింది. అధ్యక్షులు ముప్పిడి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మెరుగు బాలకృష్ణ యాదవ్, కేసారం బాల్‌రెడ్డి, నల్ల నాగేశ్వర్, ప్రధాన కార్యదర్శి దుడ్డమోనీ దినేష్ యాదవ్, సహాయ కార్యదర్శులు సంకు నరసింహ, గోర్కంటి బాలయ్య, దొడ్డమోని ప్రభాకర్, కోశాధికారి మోటే మహేష్, కురుమ ఇతర కార్యవర్గ సభ్యులు ఉన్నారు.



## ఆర్‌టిసి యూనియన్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/కోదాడ:** ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ యూనియన్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉన్న ఆర్టీసీ యూనియన్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మంగళవారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా డిపోలోని ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులను కలిసి యూనియన్ ఎన్నికలకు సంబంధించి ప్రచారం నిర్వహించారు. అనంతరం యూనియన్ నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడి వారి సమస్యలు, ఉద్యోగ సంబంధిత అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్టీసి యూనియన్ ప్రతినిధులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ‘సర్’ ప్రక్రియ పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/నూతనకల్ :** నిర్దేశించిన సమయంలో సర్ ప్రక్రియను పూర్తి చేయాలని మండల తహశీల్దార్ శ్రీనివాసరావు బిఎల్ఓ, సూపర్‌వైజర్లను కోరారు. మంగళవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ, సూపర్‌వైజర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నో మ్యాపింగ్, ఓటర్ లిస్టులో లాజికల్ వ్యత్యాసాలు ఉన్న ఓటర్ల వివరాలను, సర్ డాక్యుమెంట్ల సేకరణ, క్లెయిమ్స్ అభ్యంతరాలను పరిశీలించారు. అనంతరం పట్టభద్రుల ఎన్నికల దరఖాస్తులను ఫారం 18 ద్వారా స్వీకరించడం వంటి విషయాలపై అవగాహన కల్పించి నిర్దేశించిన సమయంలో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. బిఎల్ఓలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లుకు సన్మానం



**ప్రజాపక్షం/బీబీ-నగర్ :** తెలంగాణ స్టేట్ పోలీస్ కంప్లెంట్ అథారిటీ సభ్యులు, మాజీ సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు యాదవ్‌ను మంగళవారం బీబీనగర్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు పరిశీలన పటిష్టత కోసం ఎనలేని సేవలు అందిస్తూ అడ్వకేట్ వృత్తిలో కొనసాగుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్యలో వారధిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పేరబోయిన బస్వరాజ్ యాదవ్, బట్టుగూడెం మాజీ ఎంపిటిసి దాసమోని వెంకట్, మోత్కూరు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జినుకుల కనకయ్య, కాసుల సాయి గౌడ్, పంజాల మహేష్ గౌడ్, పుట్ట భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఒయుకి తరలిన విద్యార్థి నాయకులు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో విద్యార్థి ఫెడరేషన్ ప్రతినిధుల మహాసభకు బీబీనగర్ మండలం నుండి ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు తరలి వెళ్ళినట్లు మండల అధ్యక్షులు పొట్ట వెంకటేశ్వర్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ ముఖ్య ఉద్దేశం విద్యార్థుల భవిష్యత్ కార్యచరణ పై మందకృష్ణ మాదిగ ప్రసంగిస్తారని తెలిపారు. వారి వెంట ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దళిత రత్న సోమవారం శంకర్, పొట్ట నవీన్ కుమార్, మద్దూర్ నర్సింగరావు, మద్దూర్ జంగయ్య, గోల్కొండ మహేష్ బాబు, పెరుమాళ్ళ వంశీకృష్ణ, దేవరకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ కార్డుల కోసం ముఖ్యమంత్రికి పోస్టుకార్డులు



ప్రజాపక్షం/చిట్యాల: టియుడబ్ల్యుజెహెచ్ 14 రాష్ట్ర కమిటి పిలుపు మేరకు జర్నలిస్టులకు హెల్త్ కార్డులను మంజూరు చేయాలన్న డిమాండ్‌తో నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలో జర్నలిస్టులు మంగళవారం ముఖ్యమంత్రికి పోస్టు కార్డులను పంపించారు. జర్నలిస్టులకు ప్రభుత్వం నగదు రహిత వైద్యం కోసం హెల్త్ కార్డులివ్వాలని, జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేఖల్లో ముఖ్యమంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స శ్రీనివాస్, నాయకులు కంభంపాటి సతీష్, చిర్ర బోయిన మల్లేష్, కొల్లోజు శ్రీకాంత్, రేగొండి వేణుమాధవ్, చెన్నోజు చంద్రశేఖర్, బొడిగె విజయ్‌కుమార్, మూడ వెంకటాద్రి, జిట్ట నరేష్, అంతటి నాగరాజు, దేశబోయిన సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ తల్లి మాదుగుల లక్ష్మమ్మకు ప్రముఖుల నివాళి



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : పోచంపల్లి మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి తల్లి మాదుగుల లక్ష్మమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం దేశ్ముఖిలో వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు రాష్ట్ర జిల్లా ముఖ్య రాజకీయ నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ విప్ గొంగిడి సునీత మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, పోచంపల్లి సింగిల్ విండో చైర్మన్ పాక మల్లేష్ యాదవ్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, గాదరి కిషోర్, మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎసందీప్ రెడ్డి, తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## గొర్రెల కాపరి బాధితుడికి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: జూలూరు గ్రామానికి చెందిన బాలమోని కిష్టయ్య యాదవ్ సుమారు 400 గొర్రెలు రైలు పట్టాల మీద మృతి చెందిన విషయంపై స్పందించిన బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత రూ.50,000 ఆర్థిక సాయం బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి సింగిల్ విండో చైర్మన్ పాక మల్లేష్ యాదవ్, జిల్లా యాదవ సంఘం నాయకులు గుండెబోయిన అయోధ్య యాదవ్, పోచంపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, పాక జంగయ్య యాదవ్, నాయకులు సోము రమేష్ కురుమ, కొత్తపల్లి జంగయ్య యాదవ్ పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సిసి కెమెరాలది కీలక పాత్ర



ప్రజాపక్షం/చౌటుప్పల్ : నేరాల నియంత్రణలో సిసి కెమరాలదే కీలక పాత్ర అని చౌటుప్పల్ సిఐ జి.మన్మథకుమార్ అన్నారు.మండలంలోని పంతంగి గ్రామంలో నైలీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సహకారంతో ఏర్పాటు చేసిన సిసి కెమరాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గంజాయి తాగిన, విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాకి శ్రీలతసుందరయ్య,ఎస్సై డి.నర్సిరెడ్డి,పంచాయతీ కార్యదర్శి కె.పద్మజ,మాజీ సర్పంచ్‌లు చీరక సంజీవరెడ్డి,అంతటి రమేష్,వార్డు సభ్యులు సప్పిడి ప్రభాకర్ రెడ్డి, మాధగోని పరమేశ్వరిశంకర్,అంతటి సౌజన్యప్రవీణ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీని శాశ్వతంగా మూసివేయాలని కలెక్టర్‌కు వినతి

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : విష వాయు రసాయనాలతో పాటు భూగర్భ జలాలను వాతావరణాన్ని కలుషితం చేస్తూ విష వ్యర్థాలను విడుదల చేసే దోతిగూడెం గ్రామంలో ఉన్న హేజిలో ఫార్మా కంపెనీని శాశ్వతంగా మూసివేయాలని కోరుతూ ఆ గ్రామ యువ నాయకులు ముద్దం సత్యం బుధవారం జిల్లా కలెక్టర్ అనురాగ జయంతికి వినతి పత్రాన్ని సమర్పించారు. గత రెండు మూడు నెలల నుంచి తరచుగా హేజిలో కంపెనీలో జరిగే ప్రమాదాలలో రియాక్టర్లు పూర్తిగా బ్లాస్టింగ్ జరిగి తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా యజమాన్యం నిర్లక్ష్యం కారణంగా అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. కోల్పోతున్న ప్రాణాలకు ఖరీదు చెల్లిస్తూ తప్పుడు అనుమతులతోని అనుమతి లేని డ్రగ్స్ ను తయారు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా పరిశ్రమను



నడుపుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఘోర ప్రమాదంలో ప్రాణ నష్టం సంభవించినందుకుగాను ప్రస్తుతం ఆ కంపెనీని తాత్కాలికంగా మూసివేసినప్పటికీని భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే శాశ్వతంగా కంపెనీని మూసివేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఎట్టకేలకు ఇందిరమ్మ ఇంటి ఒరిజినల్ పట్టా అందజేత



ప్రజాపక్షం/మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణంలో దాదాపు 15 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి ఒరిజినల్ పట్టాను మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహరెడ్డి పంపిణీ చేశారు. మంగళవారం రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో బాధిత కుటుంబానికి పట్టా పత్రాన్ని నేరుగా అందజేశారు. మిర్యాలగూడ పట్టణం 6వ వార్డు పరిధిలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన పులిపలుపుల నాగలక్ష్మి , ఆమె భర్త శ్రీనివాస్‌గౌడ్ కుటుంబానికి గత 2008 సంవత్సరంలోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. అయితే సాంకేతిక కారణాలు, అధికారిక ప్రక్రియల్లో ఆలస్యం వల్ల ఇన్నాళ్లూ వారికి ఒరిజినల్ పట్టా చేతికి అందక తీవ్ర అవస్థలు పడ్డారు. సొంత ఇంటి హక్కు పత్రాలు లేక ఇబ్బందులు పడుతున్న ఆ పేద కుటుంబం తమ సమస్యను మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన ఆయన ఆదేశాల మేరకు 6వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్య రాంబాబు ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేశారు. పెండింగ్ ఫైళ్లను పరిశీలింపజేసి ఎట్టకేలకు ఒరిజినల్ పట్టా మంజూరయ్యేలా కృషి చేశారు. ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని తమ సమస్యను చొరవ చూపి పరిష్కరించినందుకు లబ్ధిదారురాలు నాగలక్ష్మి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకు, పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి.ఇలియాస్‌ఖాన్, కౌన్సిలర్ గంగుల బిక్షం యాదవ్, నాయకులు మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, పందిరి వేణు, పులిపలుపుల శ్రీనివాస్‌గౌడ్, షేక్ ఫయాజ్, భూక్య రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## యోగా సాధనతోనే పరిపూర్ణ ఆరోగ్యం సాధ్యం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: నల్లగొండ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలోని పూలే భవనంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన పోటీలలో మిర్యాలగూడ యోగా క్లబ్ సాధకుడు గుడిపాటి కోటయ్య సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. మంగళవారం స్థానిక యోగా క్లబ్ ప్రతినిధులు ఈ వివరాలను వెల్లడించారు. విజేతగా నిలిచిన గుడిపాటి కోటయ్యను యోగా క్లబ్ శిక్షకులు, సహ సాధకులు ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. ఈ సందర్భంగా యోగా క్లబ్ శిక్షకులు కంచర్ల వెంకటేశ్వర్లు, కోలా సైదులు, కంచర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం చేకూరుతుందన్నారు. మనిషి జీవితంలో సంపూర్ణ ఆరోగ్యమే నిజమైన ఐశ్వర్యమని, ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు.



మిర్యాలగూడ యోగా క్లబ్‌ను అంతర్జాతీయ స్థాయిలో నిలిపేలా సాధకులు నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులు పైడిమర్రి సురేష్, అంజిరెడ్డి, పరమేష్, భాషా, జానపాటి శ్రీనివాస్, అంబటి వీరనారాయణ, శీలం చంద్రయ్య, శ్రీనివాస్, మక్కా, శంకర్ నాయక్, బద్దు, కర్నాటి శేఖర్, ఆలంపల్లి శ్రీనివాస్, చిల్లంచర్ల శ్రీనివాస్, దుర్గాప్రసాద్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఇ అంతిమయాత్రలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ప్రజాపక్షం/మిర్యాలగూడ: రామగుండం నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కేతావత్ నాగేశ్వర్ రావు నాయక్ మృతి పట్ల మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, శాసన మండలి సభ్యులు కేతావత్ శంకర్‌నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం కేతావత్ తండాలోని మృతుని స్వగ్రామంలో నాగేశ్వర్‌రావునాయక్ దహన సంస్కార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అంతిమ యాత్రలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ పాల్గొని స్వయంగా పాడె మోసి తమ అభిమానాన్ని, గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగేశ్వర్‌రావు నిబద్ధత, నిజాయితీ కలిగిన అధికారి అని, ఇరిగేషన్ శాఖలో సుదీర్ఘ కాలం పనిచేసి మంచి అధికారిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని తెలిపారు. ఆయన అకాల మరణం ఆ శాఖతో పాటు కేతావత్ తండా గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. శోకసంద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆ కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మృతుని అంతిమ సంస్కారాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కిషన్





నాయక్, నాగేశ్వర్ రావు, మాలోతు దశరథ్ నాయక్, డాక్టర్ జగేందర్, కేశవ్ నాయక్, గోపి నాయక్, సైదా నాయక్, రమేష్ నాయక్, నానిక్యా నాయక్, సీతారాం నాయక్, మాత్య నాయక్, నాని నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దివిస్ పరిశ్రమ సహకారం అభినందనీయం



ప్రజాపక్షం/చౌటుప్పల్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దివిస్ పరిశ్రమ అందిస్తున్న సహకారం అభినందనీయమని మునిసిపల్ కౌన్సిలర్ పోలేపల్లి లక్ష్మీ ,దామెరా ఉపసర్పంచ్ ఉప్పునూతల నర్సింహ్మ లు అన్నారు. మండలంలోని దామెరా,మునిసిపాలిటీ పరిధిలోని తాళ్ళసింగారం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన విద్యార్థులకు ఉచితంగా మందులు అందజేశారు.అదేవిధంగా రూ.32,496 విలువైన నోట్‌బుక్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.విజయకుమారి, కె.ప్రసన్నరాణి,వైద్యులు డాక్టర్ జయంత్‌కుమార్,దివిస్ ప్రతినిధులు బి.గోపి,జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ డైరెక్టర్‌గా ప్రభాకర్‌రెడ్డి



ప్రజాపక్షం/అడ్డగూడూరు : మండలంలోని చౌల్లరామారం గ్రామానికి చెందిన కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి జిల్లా డైరెక్టర్‌గా ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయన గెలుపొందారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అనురాగ్ జయంతి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సేవలను సమాజ సేవలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## పెద్దకాపర్తిలో ఉచిత రక్తదాన శిబిరం



ప్రజాపక్షం/చిట్యాల: నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో రామన్నపేట లయన్స్ క్లబ్ వారు మంగళవారం ఉచిత మెగా రక్తదాన, వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ శిబిరాలను క్లబ్ గవర్నర్ కెవి ప్రసాద్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో రామన్నపేట లయన్స్ క్లబ్ వారు ఎల్లవేళలా ముందుంటారని అభినందించారు. ప్రజల ముందుకు వచ్చి వారికి యశోద ఆసుపత్రి వైద్యులచే వైద్య సేవలందించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం, లయన్స్ క్లబ్ బాధ్యులు బాస్కర్‌రావు, మహ్మద్ ఉస్మాన్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్‌లో విద్యుత్ ప్రజాబాట



ప్రజాపక్షం/నకిరేకల్ : పట్టణంలోని పటేల్ నగర్‌లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారంం ప్రజాబాటం కార్యక్రమాన్నినిర్వహించారు. ఇందులో భాగంగా ఎస్ఎస్58/100 కేవీఏ, ఎస్ఎస్268/160 కేవీఏ సామర్థం గల ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిర్వహణ పనులు చేపట్టారు.పరిసరాల్లోని చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగించి, విద్యుత్ లైన్లకు అంతరాయం కలిగించే చెట్ల కొమ్మలను తొలగించారు.టిజిఎస్‌పిడి సిఎల్ నల్లగొండ పర్యవేక్షణ ఇంజినీర్ శ్రీనివాస్ పనులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో సహాయ ఇంజినీర్ ఆర్.ఎన్.జె.కుమార్,ఉప ఇంజినీర్ ధర్మతేజ,లైన్ ఇన్‌స్పెక్టర్,లైన్‌మెన్లు, సహాయ లైన్‌మెన్లు, జూనియర్ లైన్‌మెన్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు సస్పెన్షన్

ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ : అధికారులు, ప్రజాప్రతినిధులను బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మండల అధ్యక్షుడు ఇరిగి శ్రీనును పదవి నుంచి సస్పెండ్ చేశారు. ఇరిగి శ్రీను అరెస్టు నేపథ్యంలో జిల్లా కమిటీ ఈ క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఇన్‌చార్జి కోళ్ల శివ మాదిగ తెలిపారు.తిరుమలగిరి మండలానికి నూతన అధ్యక్షుడి నియామకాన్ని త్వరలో చేపడతామని కోళ్ల శివ మాదిగ తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



ప్రజాపక్షం/చింతలపాలెం : ప్రజాసమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని చింతలపాలెం గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నూతన మోటరును ప్రారంభించి మాట్లాడారు. బారెడ్డి పెద్ద అంతిరెడ్డి ఇంటిదగ్గర పాత మోటరు ఇబ్బంది పడుతున్నామని తెలుపడంతో వెంటనే స్పందించి కొత్త మోటార్‌ను బిగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంగాల అనంతమ్మ పుల్లయ్య, వార్డు మెంబర్ ఎస్‌కె మస్తాన్, జనగా వెంకన్న, షేక్ చిన్నబాబు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రులందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

ప్రజాపక్షం/నకిరేకల్ : అర్హులైన పట్టభద్రులందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్,స్వప్న దంపతులు కోరారు.మంగళవారం నకిరేకల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యశ్వంత్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకున్నారు. బాధ్యతాయుతమైన పౌరులుగా ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు చేసుకుని, ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

## ప్రభుత్వాలు పక్కా ప్రణాళికతో ప్రజలను ఆదుకోవాలి

### అఖిలభారత రైతుకూలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కంతుల కోటేశ్వరరావు



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: ఎల్‌నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో, దేశంలో కరువు పరిస్థితులు ప్రతి ఏడు సంవత్సరాలకు పునరావృతం అవుతుందని ఆయా పరిస్థితులను ఎదుర్కొవానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పక్కా ప్రణాళికతో ప్రజలను ఆదుకోవాలని అఖిల భారత రైతుకూలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కంతుల కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడిన కరువు పరిస్థితుల అంశంపై హుజూర్‌నగర్ పట్టణంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో కంబాల శ్రీనివాస్ అధ్యక్షతన రౌండ్‌టేండ్ సమావేశంలో మాట్లాడారు. దేశమంత కరువు కరువుదాడులు కూడా జరిగాయని, అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా ప్రభుత్వాలు స్పందించి ప్రకృతి విపత్తులో తీసుకోవాల్సిన చర్యలు వెంటనే తీసుకోవాలని కోరారు. వేసిన పంటలను కాపాడుకునేందుకు ఆరు టిఎంసిల నీటిని విడుదల చేసి, నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని అన్నారు. ఎండిన పంట పొలాలకు వరికి 30వేల రూపాయలు, మిర్చి, పత్తి పంటకు ఎకరాకు 50వేలు, కూరగాయలకు ఎకరానికి 20 వేల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లావుల రాములు, గుండు వెంకటేశ్వర్లు, కొప్పుల సైదిరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, కాకి అజయ్, కొప్పోజు సూర్యనారాయణ, బొల్లు ప్రసాద్, చెన్నగాని సైదులు, పాపిరెడ్డి, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, పాశం వెంకటనారాయణ, జడ వెంకన్న, బంటు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## యాసంగి 2026లో వరి పంట వద్దు - ఆరుతడి పంటలు వేయాలి

### జిల్లా వ్యవసాయ అధికారి



ప్రజాపక్షం/తిప్పర్తి : యాసంగి 2026లో వరి పంట వద్దని,ఆరుతడి పంటలు వేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ రైతులకు సూచించారు.మండలంలోని ఏదుళ్లపల్లిలోని రైతు వేదికలో సోమవారం తిప్పర్తి,కనగల్ మండలాల విత్తన డీలర్లతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఏవో వినోద్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులు, భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యాసంగిలో వరి సాగు చేయవద్దని స్పష్టం చేశారు. దీనికి బదులుగా తక్కువ పంట కాలం ఉన్న ఆరుతడి పంటలైన వేరుశనగ, నువ్వులు, పెసర, మినుము,ప్రోత్సహించాలని డీలర్లకు సూచించారు. ఆరుతడి పంటల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్లు పవన్,చంద్రశేఖర్,ఏడీఏ నూతన్ కుమార్, డీఎం సీడ్స్ అధికారులు, తిప్పర్తి వ్యవసాయ అధికారి సన్నీ రాజ్, సంతోషి, రజిత, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి ఎన్నికల్లో కూటమిని గెలిపించాలి

### కూటమికి ఎస్సి,ఎస్‌టి ఉద్యోగుల సంఘం మద్దతు



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఈ నెల 9న జరగనున్న కార్మిక సంఘాల ఎన్నికల్లో పోరాట పటిమ కలిగిన ఎంప్లాయిస్ యూనియన్,తెలంగాణ మజ్దూర్ యూనియన్(టి),జాతీయ మజ్దూర్ యూనియన్ కూటమిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎస్సి,ఎస్‌టి ఉద్యోగుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నల్లగొండ డిపోలో ఆ సంఘం నాయకులు,కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకత్వం తీసుకున్న నిర్ణయం మేరకు రాష్ట్ర స్థాయి గుర్తింపు కోసం బస్సు గుర్తుపై, ప్రాంతీయ స్థాయి గుర్తింపు కోసం నిచ్చెన గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కార్మికులను కోరారు. ఎస్సి, ఎస్‌టి ఉద్యోగుల సంఘం నల్లగొండ ప్రాంత అధ్యక్షుడు కె.ఎల్ నాయక్,కార్యదర్శి పి.యాదయ్య మాట్లాడుతూ ఆర్‌టిసి కార్మికుల హక్కుల పరిరక్షణ,ఉద్యోగ భద్రత, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న కూటమిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే డిమాండ్‌తో పాటు కార్మికుల హక్కుల సాధన కోసం బస్సు గుర్తుపై,ప్రాంతీయ స్థాయిలో నిచ్చెన గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కె.ఎస్ రెడ్డి,టిజె.రావు, ఎన్.ఆర్.సి. రాజు, ఏ.ఎల్.స్వామి, ఎస్.కె.గులాం రసూల్,దశరథ్, వి.ఎస్.రెడ్డి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కోసం సాహసం.. ప్రాణాలతో చెలగాటం

### ఆకతాయి బాలురను గుర్తించిన సూర్యాపేట ట్రాఫిక్ పోలీసులు



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : బైక్‌పై ప్రమాదకరంగా, అసభ్యకరంగా కూర్చొని డ్రైవింగ్ చేస్తూ సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ చేసిన బాలురను సూర్యాపేట ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. యువతలో కొందరు చేస్తున్న ఇలాంటి ఆకతాయి చేష్టలు తమకే కాకుండా రహదారిపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరంగా మారే అవకాశం ఉండటంతో పోలీసులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి ఆ బాలురను గుర్తించి మంగళవారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేవలం శిక్షించడం కాకుండా బాలుర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మానవతా దృక్పథంతో వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులు, సమాజం తమపై పెట్టుకున్న నమ్మకాన్ని గుర్తు చేస్తూ చిన్న వయసులో చేసే సరదా చేష్టలు భవిష్యత్తులో తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటయ్య, ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి, కానిస్టేబుళ్ళు సంతోష్ కుమార్, వెంకట్ రెడ్డి ఉన్నారు.

## బివిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా గడ్డం శ్రీకాంత్



ప్రజాపక్షం/గుండాల: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ, నిరుద్యోగ విద్యార్థుల సమస్యలపై కొట్లాడేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన బహుజన విద్యార్థి ఫోరం (బివిఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడిగా గడ్డం శ్రీకాంత్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ పేద విద్యార్థుల సమస్యల పట్ల, హక్కుల కోసం సామాజిక ఉద్యమంలో నిరంతరం బహుజన విద్యార్థి ఫోరం రాష్ట్ర కమిటి పనిచేస్తుందని తెలిపారు.

## భజన బృందాలను ప్రోత్సహించేందుకే పోటీలు




ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : చిన్నజీయర్ స్వామి తిరునక్షత్రం పుట్టినరోజు వేడుకల సందర్భంగా గ్రామాల్లో ఉండే కళాకారులను, భజన బృందాలను ప్రోత్సహించేందుకు జిల్లా స్థాయి భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ కన్వీనర్ నల్లాన్‌చక్రవర్తుల వేణుగోపాల చార్యులు తెలిపారు. ఉమ్మడి సూర్యాపేట, నల్లగొండ జిల్లా వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో భజన పోటీలు ప్రారంభించినట్లు చెప్పారు. భజన పోటీలతోపాటు బుధవారం (నేడు) కోలాటం, చెక్కభజన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. పోటీలకు జడ్జిలుగా అక్కెర నాగేంద్ర చారి, టిటిడి ధర్మచార్యులు, గంగుల శ్రీనివాస్, పుల్లూరి ఉమ, టిటిడి భజన బృందాల కమిటి సభ్యులు ఉన్నట్లు తెలిపారు. పోటీల్లో 38 భజన బృందాలు 600 మంది భజనపరులు పాల్గొన్నట్లు చెప్పారు.

## రాష్ట్ర ఖో-ఖో చాంపియన్‌షిప్‌కు నల్లబోతు కార్తీక్ ఎంపిక



ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ : తెలంగాణ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఖోఖో రాష్ట్ర చాంపియన్‌షిప్‌కు తిరుమలగిరి సాగర్ మండలానికి చెందిన నల్లబోతు కార్తీక్ ఎంపికయ్యాడు.నల్లగొండ ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4న జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు కార్తీక్‌ను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.తిరుమలగిరి సాగర్‌కు చెందిన నల్లబోతు వెంకటేశ్వర్లుఅంజలి దంపతుల కుమారుడు కార్తీక్ ప్రస్తుతం నాగార్జునసాగర్‌లోని బీసీ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు.ఈ నెల 15,16,17 తేదీల్లో హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగే 45వ తెలంగాణ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రాష్ట్ర చాంపియన్‌షిప్‌లో నల్లగొండ జిల్లా జట్టు నుంచి కార్తీక్ పాల్గొననున్నాడు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన కార్తీక్‌ను ప్రిన్సిపల్ రవికుమార్, పీడీలు జ్యోతి, అరుణ, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## డాక్టర్ పవిత్ర రాణికి ఎంఎల్‌సి పదవి ఇవ్వాలి



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : గవర్నర్ కోటాలో ఖాళీ అయ్యే ఎంఎల్‌సి పదవిని ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ కుమార్తె డాక్టర్ పవిత్ర వాణికి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (టిఆర్‌పిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు అప్పం శ్రీనివాసరావు కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అప్పం వీరయ్య స్మారక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 30వ తేదీన సిరిసిల్ల బహిరంగ సభలో పద్మశాలి కులస్తులను సరైన గౌరవం గుర్తింపు ఇస్తానని ప్రకటించిన విధంగా ఎంఎల్‌సి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ నాగుల శ్రీనివాస్,యలగందుల సుదర్శన్, జీవనపల్లి వెంకటేశ్వర్లు, యలంగందుల సాయి పాల్గొన్నారు.

## రబీలో వరి వద్దు... ఆరుతడి పంటలే మేలు...



ప్రజాపక్షం/నేరేడుగొమ్ము: నల్గొండ జిల్లా నేరేడుగొమ్ము మండలం రబీలో వరి వద్దు ఆరుతడి పంటలే మేలు అని నేరేడుగొమ్ము అగ్రికల్చర్ ఆఫీసర్ ఆర్య రైతులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీలర్స్ మరియు రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం ఎన్నడులేని విధంగా త్రీవమైన ఎల్‌నినో ప్రభావం వలన అతి తక్కువ వర్షపాతం నమోదు అయిందని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో వర్షాలు లేక చెరువులు, కుంటలు, బోర్లు ఎండిపోవడం జరిగిందని . ఈకార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారి యాదయ్య, స్థానిక ఫెర్టిలైజర్స్ యజమానులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మబ్బు మహేష్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో ముందుకు వెళుతూ ప్రజా సేవే లక్ష్యంగా సాగుతూ మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ చేస్తున్న ప్రజా సేవలు అభినందనీయం అని మంగళవారం గుండాల మండల కేంద్రంలో మబ్బు మహేష్ జన్మదిన వేడుకలను అభిమానులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాచిళ్ల సర్పంచ్ అల్లంశెట్టి మహేష్, పరశురాములు, మహేష్, ఆంజనేయులు, యాదయ్య, విక్రమ్, ప్రశాంత్, స్వామి, సందీప్, నరేష్, గిరి పాల్గొన్నారు.

## ఓయూలో జాతీయ సదస్సుకు తరలివెళ్లినమాదిగ విద్యార్థులు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మహాజననేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో నేడు హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో జరగనున్న మాదిగ విద్యార్థుల జాతీయ ప్రతినిధుల సదస్సును విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు మల్లెపాక వెంకన్న మాదిగ, ఎంఎస్‌పినల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జెండా ఊపి ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండలు మాదిగ,నల్లగొండ,పెద్దవూర మండలాల అధ్యక్షులు దున్న శివ మాదిగ,తలపాటి నాగరాజులు, పెండం మహేష్,బకరం భరత్,ఏర్పుల శరత్, చిలుముల విశాక్ పాల్గొన్నారు.

## ఇట్టమల్ల ఏసోబు ఆశయాలను కొనసాగించాలి



**ప్రజాపక్షం/చివ్వెంల :** సిపిఎం సీనియర్ నాయకులు, చివ్వెంల మాజీ మండల పరిషత్ అధ్యక్షులు ఇట్టమల్ల ఏసోబు ఆశయాలను కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు అన్నారు. మంగళవారం చివ్వెంల మాజీ ఎంపిపి, సిపిఎం సీనియర్ నాయకులు ఇట్టమల్ల ఏసోబు ప్రథమ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన సంస్మరణ సభలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. సిపిఎం నాయకుడిగా, రైతు సంఘం నాయకుడిగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడారని అన్నారు. నీతికి, నిజాయితీకి మారుపేరుగా నిలిచిన ఆయన ఎన్ని అడ్డంకులు ఎదురైనా చివరి వరకు పార్టీలో కొనసాగారని కొనియాడారు. ఈ సభలో మండల కార్యదర్శి ఇట్టమల్ల స్టాలిన్, నాయకులు పారేపల్లి వెంకయ్య, కలగాని సోమయ్య, తిరుమల రాజారావు, కంచరదాసు ఆనందరావు, మిర్యాల జానకిరెడ్డి, చేపూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**ప్రజాపక్షం /భువనగిరి రూరల్ :** భువనగిరి మండలంలోని చందుపట్ల పిఏసిఎస్ సంఘం పరిధిలోని చందుపట్ల గ్రామ సభ్యులు తోటకూరి పెద్దదానయ్య (54), దొమ్మాట పెంటయ్య (85), కంకల లక్ష్మి(46) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ మేరకు మంగళవారం వారి కుటుంబ వారసులకు ఒక్కొక్క కుటుంబానికి రూ.30,000ల చొప్పున మొత్తం రూ.90,000లను సంఘం సభ్యుల డివిడెండ్ నిధి నుండి PIC చైర్ పర్సన్ గొ.జీలుగు సతీష్ పవన్ ఆర్థిక సహాయం అందించనైనది. ఈ కార్యక్రమంలో జీలుగు సతీష్ పవన్ PICచైర్‌పర్సన్, PIC పర్సన్స్ చిన్నం ఉప్పలయ్య, మాటూరి నవనీతనాగరాజు, దంతూరి సత్తయ్య, సురుపంగ రవి, సిబ్బంది సీఈఓ నల్లమాసు రాములు, రైతు సభ్యులు పాల్గొన్నారు.

# పత్తిలో అధిక దిగుబడికి శాస్త్రీయ సాగు విధానాలు



**ప్రజాపక్షం/మర్రిగూడ :** మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం కపాస్ క్రాంతి మిషన్ ఫర్ ప్రొడక్టివిటీ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారులు రైతులకు పత్తి సాగుపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పత్తిలో సరైన విత్తన దూరం పాటించడం ద్వారా మొక్కల సంఖ్యను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు పంట పెరుగుదల, కలుపు నియంత్రణ,ఎరువుల వినియోగం, పురుగు తెగుళ్ల యాజమాన్యం వంటి అంశాలపై శా)యంగా దృష్టి సారించవచ్చని వివరించారు. క్లోజర్ స్పేసింగ్,అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేస్తున్న రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు.సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సమయానుకూలంగా చేపట్టాల్సిన సాగు చర్యలను వివరించారు. రైతులు సాంప్రదాయ పద్ధతులే కాకుండా శా)య విధానాలను అవలంబించి తక్కువ ఖర్చుతో మెరుగైన దిగుబడులు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లపంగి నరసింహ,మండల వ్యవసాయ అధికారి మర్రి సాహస్,వ్యవసాయ విస్తరణ అధికారి సుజాత,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా రక్తదాన శిబిరం



**ప్రజాపక్షం/రామన్నపేట :** రక్తదానం ప్రాణదానంతో సమానమని అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో,రక్త నిల్వలను పెంచి ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు ముఖ్య అతిథిగా రామన్నపేట లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ కేవీ ప్రసాద్ ఉచిత మెగా రక్తదానం, హెల్త్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ డా.భాస్కర్ రావు వనకంటి, సెక్రటరీ లయన్ మహమ్మద్ ఉస్మాన్, ట్రెజరర్ లయన్ నరేందర్ రెడ్డి గంట్ల మాట్లాడుతూ యశోద హాస్పిటల్ మలక్ పేట వారి సౌజన్యంతో షుగర్ ,ర్యాండం షుగర్,ఇసీజీ, టుడిఏకో,కంటి పరీక్ష చెకప్, రక్తదానం వంటివి పరీక్షలు చేయడం జరిగింది.దీనికి సంబంధించిన డాక్టర్స్ రవితేజ,రేవంత్,దుర్గశ్రీ , నీహారిక లు కలిసి గ్రామస్థుల యొక్క ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. అత్యవసర సమయాల్లో రక్తం అవసరమైన వారికి సహాయం అందించడమే లక్ష్యంగా ఇలాంటి మరెన్నో హెల్త్ చెకప్ వంటి సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్న రామన్నపేట లయన్స్ క్లబ్ కాకులరపు బొర్రా రెడ్డి, గ్రామస్తులు పేరుపేరునా అభినందించారు. ఐ డోనేషన్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, టెక్నిషన్ జానీ ఆధ్వర్యంలో గ్రామంలో నేత్రదానానికి ప్రతి ఒక్కరూ ఇవ్వాలని గ్రామంలో ప్రైమరీ స్కూల్ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు,గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం,మాజీ సర్పంచ్ లు కందిమళ్ళ శిశుపాల్ రెడ్డి,మర్రి జలందర్ రెడ్డి,ఒర్సు సైదులు, లవకుమార్,రాకేష్,శంకర్, యాదగిరి,రమేష్ పాల్గొన్నారు.

# డిగ్రీ బ్యాక్‌లాగ్ విద్యార్థులకు సదవకాశం

ప్రిన్సిపాల్ రాహత్ ఖానం



**ప్రజాపక్షం/రామన్నపేట :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో గతంలో డిగ్రీ పూర్తి చేసి, 3 మరియు 5వ సెమిస్టర్లలో బ్యాక్లాగ్ ఉన్న విద్యార్థులకు యూనివర్సిటీ మరో వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు విద్యార్థులు పరీక్షలు రాసుకునేందుకు ఒక చక్కటి అవకాశం లభించిందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం ఒక ప్రకటనలో తెలిపారు. 2021 నుండి 2025 వరకు గల విద్యా సంవత్సరాల్లో 3 మరియు 5వ సెమిస్టర్లలో బ్యాక్లాగ్ ఉన్న విద్యార్థులు అర్హులని.అసక్తి గల విద్యార్థులు తమ ఫీజులను అక్టోబర్ 15వ తేదీ వరకు కళాశాలలోని పరీక్షల విభాగంలో సకాలంలో చెల్లించాలని.విద్యార్థులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,తమ పెండింగ్ పరీక్షలను రాసి ఉత్తీర్ణత సాధించాలని ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు.

# సిఇసి జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

ఓటు బచావో..దేశ్ బచావో నినాదంతో నల్లగొండలో అఖిలపక్షాల లాంగ్‌మార్చ్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడాలని,సీఈసీ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస్ నేత,తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్ రెడ్డి,సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరి సాగర్ డిమాండ్ చేశారు.ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేసి, పాత ఓటర్ల జాబితాను కొనసాగించాలని కోరారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం (ఓటు బచావో.. దేశ్ బచావో) నినాదంతో మంగళవారం నల్లగొండ పట్టణంలోని డైట్ కళాశాల,ఐటిఐ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు అఖిలపక్షాల ఆధ్వర్యంలో లాంగ్‌మార్చ్ నిర్వహించారు. దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది పేదల ఓట్లను తొలగించారని వారు ఆరోపిస్తూ, అర్హులైన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనన్నారు.ఓటు హక్కును హరించే అధికారం ఎవరికి లేదని, తొలగించిన అర్హులైన ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జిల్లాపల్లి పరమేష్, ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామి,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగోని మాధవి,రాష్ట్ర నాయకురాలు సుకన్య,తెలంగాణ జన సమితి నాయకులు గుండెబోయిన నాగేశ్వరరావు,పులి పాపయ్య, పోసిరెడ్డి సంతోష్ రెడ్డి,చ ర్లపల్లి గౌతమ్, చింతమల్ల వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి చామలపై ఫేక్ వీడియోల ప్రచారం

సైబర్ క్రైమ్ను ఆశ్రయించిన టీపీసీసీ నేతలు

**ప్రజాపక్షం/రామన్నపేట :** భువనగిరి పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కమ్యూనికేషన్,పబ్లిసిటీ చైర్మన్ చామల కిరణ్ కుమార్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో తప్పుడు వీడియోలు సృష్టిస్తున్న నకిలీ ఛానెళ్లు, ఖాతాలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో మండిపడింది. రాజకీయంగా ఆయనను ఎదుర్కొనే సత్తా లేకనే కొందరు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని టీపీసీసీ నేతలు మండిపడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి వస్తున్న ఆదరణను ఓర్వలేకనే ప్రతిపక్షాలు ఇలాంటి చీకటి రాజకీయాలకు తెరలేపాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు మేడి రవిచంద్ర,మానవవత్ రాయ్, అల్లం భాస్కర్,శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

## పట్టభద్రులు క్రియాశీలక పాత్ర పోషించాలి



**ప్రజాపక్షం/రామన్నపేట :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియ జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా నకిరేకల్ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ స్వప్న దంపతులు తమ పట్టభద్రుల ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ విధిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తును, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో యువత,పట్టభద్రులు క్రియాశీలక పాత్ర పోషించాలని, బాధ్యతాయుతంగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకొని ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని దైద రవీందర్ కోరారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న వెలుగు సీసీ గోగు వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/రామన్నపేట :** మండలంలో అత్యధిక మహిళా సంఘాలను ఏర్పాటు చేయడంలో విశేష కృషి చేసిన వెలుగు సీసీ గోగు వెంకటేశ్వర్లుకు ఉత్తమ అవార్డు దక్కింది. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఈ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా డీఆర్డీఓ నాగిరెడ్డి, సెర్ప్ సదరం పీఎం శైలజ చేతుల మీదుగా వెంకటేశ్వర్లు ఉత్తమ అవార్డును అందుకున్నారు.అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. మహిళా సంఘాల బలోపేతానికి,నూతన సంఘాల ఏర్పాటుకు వెంకటేశ్వర్లు అందించిన సేవలను అధికారులు ఈ సందర్భంగా కొనియాడారు. ఆయన అవార్డు అందుకోవడం పట్ల మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు,మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## పట్టభద్రులు ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** రానున్న పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో పాల్గొనేందుకు ప్రతి ఒక్క పట్టభద్రుడు తన ఓటు నమోదు చేసుకోవాలని బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు, మాజీ జడ్‌పిటిసి జీడి భిక్షం, మండల అధ్యక్షులు వంగల శ్రీనివాస రెడ్డి, జిల్లా నాయకులు ఈదుల యాదగిరి, గ్రామ సర్పంచ్ బీరవోలు వెంకట కృష్ణారెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని సోలిపేట గ్రామంలో పట్టభద్రులకు ఓటు నమోదుపై అవగాహన కల్పించి మాట్లాడారు. ప్రతి ఒక్క పట్టభద్రుడు నూతనంగా తమ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. పట్టభద్రులు ఓటు నమోదు చేసేందుకు బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న ప్రాధాన్యతను సంతరించుకున్నందున పట్టభద్రులు సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నర్రా పరమేష్, యరకల సూర్యనారాయణ గౌడ్, సూరం లక్ష్మీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.



## యోగా పోటీలలో మెరిసిన మందారాలు

**ప్రజాపక్షం/వేములపల్లి:** ఇటీవల జిల్లాస్థాయిలో జరిగిన యోగా పోటీలలో ఉమ్మడి మండలం తోపుచర్ల,వేములపల్లి గ్రామాలకు చెందిన వల్లపుదాసు నక్షత్ర,పుట్టల హయతిలు అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ,తృతీయ బహుమతులు కైవసం చేసుకున్నారు . నల్గొండలో జరిగిన ఈపోటీలలో జిల్లా నలుమూలల నుండి అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో నక్షత్ర,హయతి తమ యోగాసనాలతో అందరినీ ఆకట్టుకుని ప్రథమ, స్థానంలో వల్లపుదాసు నక్షత్ర,తృతీయ స్థానంలో పుట్టల హయతి నిలిచి బహుమతులు కైవసం చేసుకున్నారు,ఈ సందర్భంగావారికి అవంతి పురం గిరిజన సంక్షేమ పాఠశాల నిర్వాహకులు బహుమతితో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు.

## వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు, పండ్ల పంపిణీ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పితృ పక్షం సందర్భంగా మేళ్లదుప్పలపల్లిలోని సాయి చైతన్య వృద్ధాశ్రమంలో మంగళవారం వృద్ధులకు నిత్యావసర సరుకులు, పండ్లను ఎఫ్సీఐ ఏజీఎం డా. రాఘవేంద్ర సింగ్ ఆధ్వర్యంలో ఆ సంస్థ ఉద్యోగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాఘవేంద్ర సింగ్ మాట్లాడుతూ ఆశ్రమ నిర్వహణను ఎంతో నిబద్ధతతో నిర్వహిస్తు న్న నిర్వాహకులు జులకంటి వెంకట్ రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఫ్సీఐ సిబ్బంది కాసిరెడ్డి,సజిత్,సతీష్ రెడ్డి, మమత, స్వాతి పాల్గొన్నారు.

## పోషక ఆహార వారోత్సవాలు



**ప్రజాపక్షం/చండూరుః** మున్సిపాలిటీలోని అంగడిపేట అంగన్వాడీ సెంటర్‌లో మంగళవారం పోషక ఆహార వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 4వ వార్డు కౌన్సిలర్ జెల్ల ధనమ్మశ్రీనివాసులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ధనమ్మశ్రీనివాస్ మాట్లాడుతూ చిన్నారులు , గర్భిణీలు ,బాలింతకు పౌష్టికరమైన అహారం ఎంతో అవసరమన్నారు. పోషక ఆహారం ద్వార ఆరోగ్యకమమైన జీవనానికి పునాది పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 'సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు జెల్ల శ్రీనివాసులు , అంగన్వాడీ సూపర్‌వైజర్ యాదమ్మ , కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు , పాఠశాల ఉపాధ్యాయులు ,ఎఎన్ఎం , ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా కంపెనీలను నిరాధార ఆరోపణలతో మూసివేయొద్దు

### ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి నుంచి కాపాడాలి



**ప్రజాపక్షం/నల్లగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్పోచంపల్లి మండల పరిధిలోని దోతిగూడెం,అంతమ్మగూడెం గ్రామాల పరిధిలో సెజ్‌లో ఏర్పాటైన ఫార్మా కంపెనీలపై నిరాధార ఆరోపణలు చేయడం వల్ల పరిశ్రమలు మూతపడే పరిస్థితి ఏర్పడుతోందని, దీంతో తమ ఉపాధి కోల్పోయి కుటుంబాలతో సహా రోడ్డున పడే ప్రమాదం ఉందని ఫార్మా కంపెనీల ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీలపై వచ్చే ఫిర్యాదులను వాస్తవాలను పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.మంగళవారం నల్లగొండ పట్టణంలోని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ప్రాంతీయ కార్యాలయంలో హేజలో ల్యాబ్స్, బృందావన్ లేబొరేటరీస్,వీజే సాయి కెమ్, ఎస్వీఆర్ లేబొరేటరీస్ తదితర కంపెనీలకు చెందిన ఉద్యోగులు వినతిపత్రం సమర్పించారు. గోవర్ధన్,అనిల్‌కుమార్‌రెడ్డి,శ్రీకాంత్‌రెడ్డి,రాజేష్,సంగీత్‌కుమార్, రాంగోపాల్, రసూల్ శ్రీనివాస్, శంకర్, ఎం.రాజు, నవీన్‌కుమార్ రెడ్డి, హనుమాన్,రవి,శ్రీశైలం తదితరులు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి కూడా వినతిపత్రం సమర్పించి తమ సమస్యలను వివరించారు.పరిశ్రమలు పర్యావరణ, కాలుష్య నియంత్రణ, భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని, అదే సమయంలో నిబంధనలు పాటిస్తున్న పరిశ్రమల్లో పనిచేస్తున్న తమ ఉద్యోగ భద్రతకు కూడా ప్రభుత్వం భరోసా కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఎంజియులో అంతర్ కళాశాల హ్యాండ్‌బాల్ పోటీలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్,యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో మంగళవారం అంతర్ కళాశాల హ్యాండ్‌బాల్ పురుషుల, మహిళల పోటీలు ప్రారంభమయ్యాయి.ఈ పోటీలను ఎంజీయూ రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి, యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ పసుపుల మద్దిలేటి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి మహిళల విభాగంలో ఆరు జట్లు, పురుషుల విభాగంలో నాలుగు జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. అలాగే ఐయూటీ సెలక్షన్స్ కోసం వివిధ కళాశాలలకు చెందిన పలువురు క్రీడాకారులు వ్యక్తిగతంగా పాల్గొన్నారని, సెలక్షన్స్ యాదాద్రిభువనగిరి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళల విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఆర్. మురళి, పురుషుల విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ వై. శ్రీనివాసరెడ్డి, వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, హ్యాండ్‌బాల్ క్రీడాకారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# చూసి ఓర్వలేకనే దాడి చేశారు: చీకోటి ప్రవీణ్ కుమార్ ఫైర్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు డా. నాగం వర్షిత్ రెడ్డి తల్లి నాగం శ్రీదేవి ఇంటిపై జరిగిన దాడి జరిగి 15 రోజులు గడుస్తున్నా పోలీసులు నిందితులను అరెస్ట్ చేయకపోవడంపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చీకోటి ప్రవీణ్ కుమార్ తీవ్రంగా మండిపడ్డారు.మంగళవారం పట్టణంలో శ్రీదేవిని పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇది కేవలం ఇంటిపై దాడి కాదని, రాజకీయ కక్ష సాధింపు కుట్ర అని ఆరోపించారు. ఇంట్లో వస్తువులను ధ్వంసం చేయడమే కాకుండా హిందూ దేవుళ్ల చిత్రపటాలను కింద పడేసి తొక్కి ధ్వంసం చేయడం అత్యంత నీచమైన చర్య అని, ఇలాంటి చర్యను సహించబోమని అన్నారు.ఈ దాడిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు పాల్గొన్నారని ఆరోపించారు.బీజేపీ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ అవినీతి, అరాచకాలను ప్రశ్నిస్తున్నందుకు ఈ దాడికి పాల్పడ్డారని అన్నారు. డా. వర్షిత్ రెడ్డి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి యువతను,అన్ని సామాజిక వర్గాలను కలుపుకుంటూ పార్టీని బలోపేతం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు జి.రవి గౌడ్,నకరకంటి మొగులయ్య,జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి,రాష్ట్ర నాయకులు పాలకూరి రవిగౌడ్,పట్టణ అధ్యక్షుడు మిర్యాల వెంకటేశం, నాయకులు పెరిక నరసింహ,వంగూరి రాఖీ,అక్కనపల్లి బలరాం,దాసోజు యాదగిరి చారి,పకీరు మోహన్ రెడ్డి,ఆకునూరి సత్యనారాయణ, రావెల్ల కాశమ్మ,గోలి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్లకు ఘనంగా సన్మానం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అంగన్ మిలన సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 36వ వార్డు హనుమాన్ నగర్‌లోని అంగన్‌వాడీ, ప్రీప్రైమరీ స్కూల్ లో అంగన్‌వాడీ టీచర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు, సిబ్బంది చిన్నారుల విద్య, పోషణ, ఆరోగ్యం అభివృద్ధిలో వారు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మిరియాల వెంకటేశం, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పకీరు మోహన్ రెడ్డి,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావిళ్ల కాశమ్మ, మహిళా మోర్చా టౌన్ ప్రెసిడెంట్ గోగులోతు తార, ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ మునగాల సుధారాణితో బద్రమ్మ,రమాదేవి, నాగేశ్వరి, నాగమణి, లక్ష్మీ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కలం నుంచి కృత్రిమ మేధ వరకు.. జర్నలిస్టులకు సరికొత్త శిక్షణ

**ప్రజాపక్షం/నందికొండ:** సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ (ఏఐ), సోషల్ మీడియా వార్తా సేకరణ నుంచి ప్రచారం వరకు మీడియా స్వరూపాన్నే మారుస్తున్న నేపథ్యంలో వర్కింగ్ జర్నలిస్టులను ఆధునిక పోకడలకు అనుగుణంగా సన్నద్ధం చేసేందుకు రాష్ట్ర మీడియా అకాడమీ ప్రత్యేక శిక్షణకు శ్రీకారం చుట్టింది.నాగార్జున సాగర్, పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల కోసం ఏఐ, సోషల్ మీడియా అంశాలపై ఒకరోజు ప్రత్యేక వర్క్‌షాప్‌ను ఈనెల 12న నిర్వహించనున్నారు. నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ శిక్షణ కొనసాగనుంది.రాష్ట్ర మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ శిక్షణలో 75 మంది జర్నలిస్టులకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**ప్రజాపక్షం/చండూరుః** మండల స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను అభినందిస్తూ వారికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ బండారు యాదగిరి, మండల విద్యాధికారి ఊట్కూరి సుధాకర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ,తుమ్మలపల్లి సర్పంచ్ బోయపల్లి రాజేష్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేకల సాగర్‌రెడ్డి ,ఉపాధ్యాయులు మాదగోని వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు దసరా పండుగను పురస్కరించుకొని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చండూరు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమని అన్నారు. కమీషనర్ మల్లేశం మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ప్రతి రోజు అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ , కౌన్సిలర్లు ఋషిపాక వాసు, సాయ సుజాత యాదవరెడ్డి, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మావెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్ , కటకం రమేష్ మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళపై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలి



**ప్రజాపక్షం/చింతపల్లి :** వివోఏగా బాధ్యతలు నిర్వహిస్తున్న దళిత మహిళ అయిన మాధవిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు, షాద్‌నగర్ మాజీ శాసనసభ్యులు బక్కని నర్సింహ్మ డిమాండ్ చేశారు. నర్సింహ్మ మంగళవారం మాధవి స్వగ్రామానిక చేరుకొని ఆమెను పరామర్శించి భరోసా ఇచ్చారు. సమాజంలో ఇలాంటి అవమానకరమైన కార్యక్రమాలకు ఆజ్యం పోయడం సిగ్గుచేటని, ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నల్లగొండ పార్లమెంట్ కన్వినర్‌కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, బంటె వెంకటేశ్వర్లు, పోలంపల్లి అశోక్, వస్కుల కృష్ణయ్య, గూడెపు రాఘవులు తదితరులు పాల్గొన్నారు.